క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భానుపురి : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయితబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శి బుక్క రాంబాబు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు సరైన న్యాయం జరుగుతుందని భావించినప్పటికీ కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగలేదని అన్నారు. కనీసం ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బుక్క రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యుడు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాస రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చలిగంటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి

తిరుమలగిరి : తాటిపాముల, నందాపురం గ్రామాలలో ప్రభుత్వం ఇసుక రీచ్‌లను గుర్తించిందని, ఇసుక అవసరం ఉన్న వారు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని తహసీల్దార్ హరిప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.

నీటి సమస్యతో ఇబ్బందులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఎస్సీ మాలకాలనీలో 4నెలలుగా గ్రామ పంచాయతీ నల్లాలు రాక నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. గ్రామపంచాయతీ నీరు కాలనీకి నిలిచిపోయిన విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లగా నిధుల సమస్య ఉందని చెబుతున్నారని చెప్పారు. ఈ విషయమై సోమవారం కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు కాలనీ వాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

క్రీడల్లో రాణించిన విద్యార్థులకు అభినందన



క్రీడా పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

పెన్‌పహాడ్ : క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పీఎంశ్రీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 23 వరకు వికారాబాద్‌లో నిర్వహించిన కబడ్డీ చాంపియన్ షిప్ పోటీల్లో బాలబాలికలు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. సీఈసీ గ్రూపు విద్యార్థులు దుర్గాప్రసాద్, సాయిరాంలు వ్యక్తిగత ప్రతిభ కనబర్చడంతో షీల్డులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అర్వపల్లి మండల కేంద్రంలోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ద్వితీయ బహుమతి రూ.20వేలు సాధించినట్లు ఆయన తెలిపారు.

పాఠశాలలో తాగునీటి సమస్యకు పరిష్కారం



అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లాలు ప్రారంభిస్తున్న దాత సుధీర్‌కుమార్

పెన్‌పహాడ్ : విద్యార్థుల దాహార్తి తీర్చడం అభినందనీయమని ఉపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. నాగులపాటి అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడాది నుంచి బోరు పనిచేయకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దాత డాక్టర్ దాచేపల్లి సుధీర్ ఆ పాఠశాలకు రూ. 35వేలతో బోరును బాగు చేయించి నల్లాలు ఏర్పాటు చేయించి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమా సందీప్, బంగారు సుధాకర్, దాచేపల్లి అంజయ్య, ఉపాధ్యాయులు ప్రదీప్, సునీత, షబానా పాల్గొన్నారు.

వాయిలసింగారంలో లింగమంతులస్వామి జాతర

అనంతగిరి : అనంతగిరి మండలంలోని వాయిలసింగారంలో లింగమంతులస్వామి జాతర సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వరరావు, బుర్ర పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, సైదులు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు హైవే మరమ్మతు షురూ..



హైవేపై వెలగని సెంట్రల్ లైట్లు



హైవే వెంట శుభ్రం చేస్తున్న కూలీలు

- సూర్యాపేట–జనగామ హైవేపై రూ.12కోట్లతో నిర్వహణ

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ 365బీ హైవే మరమ్మతు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. అయితే ఈ జాతీయ రహదారి విస్తరణ జరిగాక కాంట్రాక్టర్ నాలుగేళ్ల గడువు పూర్తయి 6నెలలు దాటింది. అప్పటి నుంచి మరమ్మతులకు టెండర్ ప్రక్రియ ముందుకు సాగలేదు. అయితే ఇటీవల టెండర్ పూర్తి కావడంతో మరమ్మతు పనులను ప్రారంభించారు. సూర్యాపేట నుంచి అర్వపల్లి, తిరుమలగిరి మీదుగా జనగామ జిల్లా కేంద్రానికి 43 కిలోమీటర్ల రోడ్డును 2018లో రూ.138కోట్లతో విస్తరించారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగాక 4ఏళ్ల పాటు ఏ చిన్న రోడ్డు సమస్య ఏర్పడినా నిర్మాణ కంపెనీ చూడాల్సి ఉంటుంది. అందులో భాగంగానే నాలుగేళ్లు రోడ్డు నిర్మాణ కంపెనీ వారు పర్యవేక్షించారు. ఆరు నెలల కిందట గడువు పూర్తి కావడంతో అప్పటి నుంచి టెండరు జరగక మరమ్మతులు నిలిచిపోయాయి.



సెంట్రల్ లైట్ల మరమ్మతు చేస్తున్న ఎలక్ట్రీషియన్

కొనసాగుతున్న పనులు..

సూర్యాపేట–జనగామ రహదారి విస్తరణలో భాగంగా రామన్నగూడెం, అర్వపల్లి, తిరుమలగిరి, దేవరుప్పల, నర్మెట ప్రాంతాలలో మొత్తం సుమారు 12 కిలోమీటర్ల పొడవున రెయిలింగ్ నిర్మించి సెంట్రల్ లైట్లను ఏర్పాటు చేశారు. అలాగే అవసరమైన చోట మెటల్ క్రాష్ బ్యారియర్‌లు నిర్మించారు. అయితే టెండర్ పూర్తిగాక గత ఆరు నెలలుగా నిర్వహణ లేకుండాపోయింది. ఇటీవల రూ.12కోట్లతో టెండర్ ప్రక్రియ చేపట్టడంతో మరమ్మతు పనులను చేపట్టారు. ఈ నిధులతో రెయిలింగ్ మరమ్మతులు, సెంట్రల్ లైట్ల రిపేర్, గుంతలు పూడ్చడం, బస్ షెల్టర్‌ల మరమ్మతు, బీటీ రెన్యూవల్, రోడ్డు సేఫ్టీ తదితర పనులు చేపట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం సూర్యాపేట నుంచి జనగామ వరకు మరమ్మతు పనులు జరుగుతున్నాయి. అర్వపల్లి, తిరుమలగిరి, రామన్నగూడెంలలో ఈ హైవే వెంట కంపచెట్లు తొలగించడం, రహదారిని శుభ్రం చేయడం, సెంట్రల్ లైట్ల మరమ్మతు పనులు చేపడుతున్నారు. యూబీఎస్ ఇన్‌ఫ్రా కంపెనీ వారు ఈ పనులను నిర్వహిస్తున్నారు. కొత్తగా జరిగిన టెండర్‌లో 5ఏళ్ల పాటు కాంట్రాక్టర్ నిర్వహణ పనులు చూడనున్నారు.

మరమ్మతు చేపట్టడం సంతోషకరం

సూర్యాపేట నుంచి తిరుమలగిరి వరకు రోడ్డు మరమ్మతు చేయించి సెంట్రల్ లైట్లను పునరుద్ధరించాలని అధికారులకు కొన్ని నెలలుగా మొరపెట్టుకుంటున్నాం. ఎట్టకేలకు పనులను మొదలు పెట్టడం సంతోషకరం. ఈ హైవేపై నెలకొన్న అన్ని సమస్యలను తీర్చాలి.

– ఈదురు వీరపాపయ్య, అర్వపల్లి

పనులు నిర్వహిస్తున్నాం

సూర్యాపేట నుంచి తిరుమలగిరి వరకు తమ సబ్‌డివిజన్ పరిధిలోని హైవేపై నెలకొన్న సమస్యలను తీర్చుతున్నాం. ప్రస్తుతం రోడ్డు వెంట కంపచెట్లు తొలగించడం, శుభ్రం చేయడం, సెంట్రల్‌లైట్ల మరమ్మతు పనులు జరుగుతున్నాయి.

– యనగందుల రాజారాం, హైవే ఏఈఈ

మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రీ సత్య సాంబశివ స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలు సోమవారం కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక మండపంపై గణపతి పూజ పుణ్యాహవాచనం, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ, రుద్ర హోమం పూజలు జరిపారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ మాట్లాడారు. ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా 24 గంటలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెల్లవారుజామున 6 గంటల నుంచి 12 గంటల వరకు భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి స్వహస్తాలతో అభిషేకం చేసుకోవచ్చన్నారు. మారేడు దళాలతో పూజ, శివలింగాకృతిలో దీపోత్సవం, ఎదుర్కోలు మహోత్సవం, శివ కల్యాణం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బెలిదే అశోక్, యామా వెంకటేశ్వర్లు, యామా విజయలక్ష్మి, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు



అన్నదానం చేస్తున్న భారతి సిమెంట్ ప్రతినిధులు

నూతనకల్: మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వేదపండితులు సోమవారం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి ఈ వేడుకలకు హాజరై దేవాలయ అభివృద్ధి కోసం తన వంతుగా రూ.50116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తొనుకునూరి సైదులుగౌడ్, ఇమ్మడి విజయ్‌కుమార్, శంభారెడ్డి, ఇమ్మడి జయకుమార్, తీగల ప్రీతమ్, మారగాని వెంకటయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, నకిరేకంటి వెంకన్న, బండపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందించి భారతి సిమెంట్ భక్తులకు వెన్నుదన్నుగా నిలుస్తోందని భారతి సిమెంట్ రీజినల్ మేనేజర్ వట్టి నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం వెంకేపల్లిలోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో భక్తులకు భారతి సిమెంట్ వారి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ రజనీ కాంత్, మహాలక్ష్మి ట్రేడర్స్ శ్రీశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీపుష్పయాగం



అర్వపల్లి దేవాలయంలో శ్రీపుష్పయాగంలో పాల్గొన్న చైర్మన్ వెంకట్‌రెడ్డి, అర్చకులు, భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి శ్రీపుష్పయాగం, ద్వాదశ ప్రదక్షిణలను కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నర్సింహస్వామిని దేవరాజ వాహనంపై, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పల్లకిలో అదిష్ఠింపజేసి ఆలయం చుట్టూ 12సార్లు ప్రదక్షిణలు చేశారు. అంతకు ముందు విశ్వక్సేనారాధన, పంచామృతాభిషేకం చేశారు. ఈ సందర్భంగా 12 రకాల నైవేద్యాలను స్వామికి సమర్పించిన అనంతరం భక్తులకు పంచారు. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, ధర్మకర్తలు అనిల్, కృష్ణమూర్తి, వెంకట్‌రెడ్డి, అర్చకస్వాములు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, ఆనంద్‌దీక్షితులు, ప్రవీణ్‌దీక్షితులు, నర్సింహదీక్షితులు, మాధవాచార్యులు, ఈశ్వణ్, పెద్దింటి రామకృష్ణచక్రవర్తి, బొర్ర ప్రభాకరాచార్యులు, శిగ శ్రీను, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



కాసర్లపహాడ్ జెడ్పీ హెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

అర్వపల్లి : మండలపరిధిలోని కాసర్లపహాడ్ జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా మహేష్, డీఈఓగా వినయ్, ఎంఈఓగా వెంకటేష్, హెచ్‌ఎంగా లోకేశ్వరి, ఉపాధ్యాయులుగా సాయితేజ, శ్రీజ, ఉమేష్, వర్షశ్రీ, చందన, ఉషశ్రీ, ఆనందిని, వైష్ణవి, శివతేజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం డి. నాగరాజు, ఉపాధ్యాయులు చల్లా వెంకటేశ్వర్లు, సీమ, వైపీ. రావు, నిర్మలకుమారి, ఎం. యాదగిరి పాల్గొన్నారు.

రూ. కోటితో సీసీరోడ్ల నిర్మాణ పనులు



జాజిరెడ్డిగూడెంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి మంజూరైన రూ.కోటితో జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి చెప్పారు. జాజిరెడ్డిగూడెంలో రూ. 5లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్ల పనులను సోమవారం పరిశీలించారు. గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణంతో పారిశుద్ధ్య సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, తాటిపాముల జలేందర్, మాదగాని విక్రం, నిమ్మల కుమార్, నిమ్మల నిరంజన్, సైదుల కిరణ్, డి.సర్దార్, బి.శేఖర్, ఉదయ్, కూరం నాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు రూ. 20వేలు విరాళం

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో బుధవారం జరిగే మహాశివరాత్రి వేడుకల సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహణకు జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి సోమవారం రూ. 20వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ



దుబ్బతండాలో బొడ్రాయిని ప్రతిష్ఠించేందుకు తీసుకువస్తున్న భక్తులు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని దుబ్బ తండాలో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శివరామకృష్ణ వేదమంత్రోచ్ఛరణల నడుమ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠాపన చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

హామీలు అమలు చేయాలి

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం సీనియర్ నాయకుడు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం తిరుమలగిరి మండలం వెలిశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడారు లింగయ్య, చిత్తలూరు సోమయ్య, కొముర‌య్య, పొన్నం సోమయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

సన్న ధాన్యానికి రూ.500బోనస్ చెల్లించాలి



తుంగతుర్తిలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములుగౌడ్, మట్టపల్లి శ్రీశైలం, నరేష్, ఈరోజీ, కొండగడుపుల నాగయ్య, మహేందర్, భాస్కర్, మట్టిపెల్లి వెంకట్, జటంగి రవి, శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు, రైతులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థిక సాయం అందజేత



ఆత్మకూర్ (ఎస్) : బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేస్తున్న యూనియన్ నాయకులు

నాగారం: మండలపరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెంది నాతి రాణి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు కలిసి సోమవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం, రూ.23,500 ఆర్థికసాయం అందజేశారు. మృతురాలి కుమారుడైన నరేష్ స్నేహితులు, అన్నోజిగూడ ఆటో యూనియన్ సభ్యులు సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.17వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, రమేష్, ముత్యాలు, శ్రీను, భాషా, సురేష్, దేవేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

ఈటూరుకు చెందిన పేరాల జ్యోతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించింది. ప్రతిభ యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతురాలి చిన్న కుమార్తె పేరాల అశ్విని పేరు మీద రూ.2,000 పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన ఆరె సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మృతుడి కుటుంబీకులను జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి పరామర్శించి రూ. 8వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగధౌరి శ్రీనివాస్, జాల నర్సయ్య, కుదురుపాక ఉదయ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : పీఓపీ వర్కర్‌గా పనిచేస్తున్న మండల పరిధిలోని ఏనుబాముల గ్రామానికి చెందిన చింతకుంట్ల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అయితే పీఓపీ సీలింగ్ వర్కర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో ఆ యూనియన్ నాయకులు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 33,000 ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఎన్ పీఓపీ సీలింగ్ షాప్ ఓనర్ రఫీ, పీఓపీ సీలింగ్ మేస్త్రీలు పాషా, వీరేందర్, పూల్‌చంద్, ఆనంద్, నియాజ్, ఎడ్ల నవీన్, చింతకుంట అలెగ్జాండర్, మురళి, శేఖర్, ప్రవీణ్, అబ్దుల్లా తాజ్, రమేష్, సంజయ్, వీరేందర్ కుమార్, లాల్మన్ నూరు, అలీ అల్తాఫ్, మహేష్, అజయ్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ఇప్పించండి సారూ..



తాటిపాములలో రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన వల్లపు సుభద్ర

తిరుమలగిరి : తాటిపాముల గ్రామానికి చెందిన వల్లపు సుభద్ర రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయింది. ఆమెకు 2023లో 70 శాతంతో కూడిన సదరమ్ సర్టిఫికెట్ వచ్చింది. అనంతరం బాధితురాలు దివ్యాంగుల పింఛన్ కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. కానీ ఆమెకు ఇంతవరకు పింఛన్ మంజూరు కాలేదు. అయితే ఆ దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, ఆన్‌లైన్ సైట్ ఓపెన్ కావడం లేదని అధికారులు చెబుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది. కాలు లేకపోవడంతో ఏ పని చేయలేకపోతున్నానని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తోంది.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : నిత్యం ధ్యానం చేస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ధ్యాన నిపుణులు డి.సుబ్బారావు, డి.విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధ్యానంపై 41 రోజుల పాటు శిక్షణ కొనసాగుతోంది. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిఒక్కరూ బిజీగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతిఒక్కరూ ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ధ్యానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నం, స్థానికులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ వైద్యశిబిరం

నడిగూడెం : ప్రభుత్వం ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న కోరారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్ధారణపై నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 75 మంది నుంచి తెమడ నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్.హరినాథ్, సూపర్‌వైజర్లు కృష్ణమూర్తి, వెంకటనర్సమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ పిడమర్తి సైదులు, మహేష్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

తుంగతుర్తి : ఈ నెల 26న జరిగే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెంలోని శివాలయాన్ని సోమవారం ముస్తాబుచేశారు. శివాలయానికి రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. శివపార్వతుల కల్యాణం సందర్భంగా రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు దొనకొండ రమేష్ తెలిపారు.

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు

అర్వపల్లి : అర్వపల్లి శివారులోని చిన్నగుట్టపై వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి నిర్వహించే కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు పులిచర్ల ప్రభు–స్నేహ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా కల్యాణ మహోత్సవ కరపత్రాలను అర్వపల్లిలో సోమవారం విడుదల చేసి మాట్లాడారు. వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



కొత్తగూడెంలో ముస్తాబైన శివాలయం



అర్వపల్లిలోని ఉమామహేశ్వరస్వామి ఆలయం

ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి



వేతన ఒప్పంద పత్రాన్ని అందిస్తున్న నాయకులు

కోదాడ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ కోరారు. సోమవారం కోదాడలోని సీఐటీయూ కార్యాలయంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన వేతనంపై చర్చించి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, టైలర్స్ యాజమాన్యం షేక్. చాంద్‌పాషా, సూర్యం, నాగచారి, పురుషోత్తం, యూనియన్ నాయకులు షేక్ జానీ, నాగయ్య, పాషా, మస్తాన్, వీరారెడ్డి, పుల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

వానరాలకు అంత్యక్రియలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్(ఎస్) : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన రెండు వానరాలకు సోమవారం ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో స్థానికులు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పక్కన వ్యవసాయ భూముల్లో వానరాల గుంపు విద్యుత్ తీగలపైకి చేరింది. ఈ క్రమంలో విద్యుదాఘాతానికి గురై రెండు వానరాలు అక్కడికక్కడే మృతి చెందాయి. అది గమనించిన స్థానికులు చనిపోయిన వానరాలను పూలదండలు, పసుపు కుంకుమలతో ఊరేగింపుగా తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నంద్యాల మల్లారెడ్డి, బొడ్డు శ్రీను, ఉప్పల శ్రీశైలం, నగిరే ఆంజనేయులు, ములకలపల్లి హుస్సేన్, వీరయ్య, మల్లయ్య, చాట్ల బాబు, నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మునగాల : మునగాల మండల పరిధిలోని బరాఖత్‌గూడెంలో సోమవారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల కమిటీ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిల్లేపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా షేక్ అబ్దుల్‌కలామ్, రావెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గోవింద నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండవ సైదులు, కోశాధికారిగా ముద్దరబోయిన శ్రీకాంత్, కార్యదర్శిగా షేక్ జానీపాషాను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాలె సామియేలు, గడ్డం చంద్రారెడ్డి, ఓరుగంటి రవి, రెణబోతు వీరారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.